# ★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు


CHRISTAVANAADU
Telugu Fortnightly
e-mail: christavanaadu1@yahoo.co.in

Head Office : D.No. 4-122, SUNDAR NAGAR, ADARSH NAGAR, VISAKHAPATNAM-530 040

Postal Regd. No. VSP-142/07-09
RNI APTEL /2006/17980


# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

విశాఖపట్నం | సంపుటి : 3 | సంచిక : 12 | ఎడిటర్ : వై. కనకరాజు | 2009 ఫిబ్రవరి 1-15 | పేజీలు : 8 | వెల : రూ. 5/-


★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.

★ ఈమాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు.




## ★ యెహోవా మంచివాడు

నిజమేకదా, ఆయనకన్నా మంచివాడెవడు? శరీరానికి దాని ఆశలకు లోబడిన వ్యక్తులెవరైనా మంచిగా జీవించి మంచివాళ్లనిపించుకొనుట బహుకష్టం. లోకంలో అందరికీ శరీరాను బంధాలుంటాయి. జననం నుండి మరణం వరకు లోకస్థులకెన్నో బంధనాలు, బాంధవ్యాలు. వాటిని జయించుటకే అనేక విధాలా ప్రయత్నిస్తుంటారు. అందు విజయులైనవారు బహుస్వల్పము. అట్టివారినే లోకం మంచివారిగా గుర్తిస్తుంది. కానీ వారికి అతి సామీప్యంగా ఉన్నవారిని వారి గురించి ప్రశ్నిస్తే వారు ఏకీభవించక పోవచ్చు. దానికనేక కారణాలుండొచ్చు. అయినా వారు మంచివారుగా లోకాన గుర్తింపుపొందుట ఎన్నదగిందే. అనేకులకు వారు స్ఫూర్తిగా నిలుస్తారనుటలో సందేహము లేకపోవచ్చు. సంపూర్ణంగా "మంచివాడు అన్పించుకోవాలంటే ఎంతో నిబద్ధతతో జీవించాలి. ప్రతిక్షణాన్ని మంచివైపు పయనింపజేయాలి.

కుటుంబస్థుల కొరకు మంచిగా ఉంటే... ఆయన తన కుటుంబాన్ని ఎంతోమంచిగా తీర్చిదిద్దుకున్నాడని లోకులు చెప్తారు. ఆయన వారి కుటుంబానికి తన జీవితాంతం మంచేచేసాడని కితాబిస్తారు. అక్కడితో ఆ మంచినం తాలూకా గుర్తింపు ముగుస్తుంది. తరువాత తరుగుతూ కొన్నాళ్ళకు మరుగైపోతుంది. అదే మంచివాడుగా ఉంటూ తన తరంలోనున్న వారందరి కోసం తపిస్తే ఆ మంచిపేరు మరెన్నో తరాలు గుర్తుంటూ స్మరించబడుతుంది. అందుకు నిదర్శనమే నేడు లోకంలో అనేక మంచిపనులు చేసిన వారిని గూర్చి ఎందరో తలంచుకొనుట వింటుంటాం. మరి కొందరిని గూర్చైతే పాఠ్యపుస్తకాల్లో పాఠ్యాంశాలుగా కూడా చదువుతున్నాం ఇదో గొప్పసంగతి. ఆయా పాఠ్యాంశాల ద్వారా వారు తరతరాలు గుర్తుంటారు. వారిలా అందరూ జీవిస్తూ వారిని ఆదర్శంగా తీసుకోవాలని బోధించబడుతున్నాం. మంచివారిని గూర్చి చరిత్రకారులు వ్రాసిందాన్ని ఎవరూ కొట్టివేయలేరు. మరుగుపరచలేరు. అందువల్ల మంచివాడుగా జీవిస్తే ఏమొస్తుంది? అన్నీ కష్టాలే, నష్టాలే అంటూ కొందరు మాట్లాడే మాటలను పట్టించుకోకూడదు. లోకంలో నిలబడేది మంచే! ఎందుకంటే లోకాన్ని కలుగజేసిన దేవుడు "మంచివాడు". ఆయన పక్షపాతం లేకుండా మంచివాళ్లకూ చెడ్డవాళ్ళకూ దేవుడే. మంచి కంటే చెడు చేసేవారినే ఎక్కువగా ప్రేమించేదేవుడు. తన ప్రేమ ద్వారా చెడ్డవారిని మంచిమార్గాన నడుపుతూ మంచివాళ్ళనుగా వారికి గుర్తింపు కలుగజేయుటకే ఆయన ఎక్కువగా ఇష్టపడతారు. అలా అని చెప్పి అందరూ చెడుచేసి చెడ్డవారవ్వాలని కాదు. మంచి వారెపుడు ఎవరికీ ఏ హానీ చేయరు. వారి వల్ల ఎవరికీ ఎటువంటి కష్టనష్టా లుండవు. అందువల్లే దేవుడు తన కృపను చెడ్డవారిపై కుమ్మరిస్తూ వారిని మంచిగా మారుస్తుంటారు. తద్వారా లోకంలో మంచివాళ్ల సంఖ్య పెరగాలన్నదే దైవోద్దేశం. ఈ లోకంలో జీవనం ముగియగానే మానవులందరూ తన యొద్దకే రావాలని దేవుని కోరిక. నరకానికి జారిపోకుండా దేవుని చెంతకు చేరేందుకు మంచిగా లోకంలో జీవించగలచాలి. దేవుడు మంచివాడు కాబట్టి మంచి వాళ్లనే ఆయన తన యొద్దకు చేర్చుకొంటారు. (వచ్చే సంచికలో...)

## న్యూస్‌ప్రింట్ దిగుమతులపై కస్టమ్స్ సుంకం ఎత్తివేత

న్యూఢిల్లీ : ఆర్థిక సంక్షోభం తాకిడికి గురైన పత్రికా రంగానికి చేయూతనిచ్చే ఉద్దేశంతో న్యూస్‌ప్రింట్ తిగుమతులపై కస్టమ్స్ సంకాన్ని పూర్తిగా ఎత్తివేస్తూ బుధవారం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సాధారణ న్యూస్ ప్రింట్‌తో పాటు మేగజైన్‌లకు ఉపయోగించే సాధారణ, తక్కువ బరువుండే న్యూస్‌ప్రింట్‌లపైనా కస్టమ్స్ సుంకాన్ని తొలగించింది.పత్రికా రంగానికి చేయూతనిచ్చేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర ఆర్థికశాఖ ఓ ప్రకటనలో తెలిపింది. న్యూస్‌ప్రింట్‌పై కస్టమ్స్ సుంకాన్ని పూర్తిగా మినహాయిస్తున్నాం. అలాగే మేగజైన్ ప్రచురణకు ఉపయోగించే సాధారణ, తక్కువ బరువుండే న్యూస్ ప్రింట్ దిగుమతులపైనా కస్టమ్స్ సుంకం రద్దు చేస్తున్నాం. అని అందులో పేర్కొన్నారు. ప్రభుత్వం గతేడాది ఏప్రిల్ 29న సాధారణ న్యూస్‌ప్రింట్ కస్టమ్స్ సుంకాన్ని ఐదు శాతాన్నికి తగ్గిస్తూ ఉత్తర్వులిచ్చింది. ప్రస్తుతం మాంద్యం ప్రభావం పత్రికా రంగంపై ఎక్కువగా పడటంతో వాటిని పూర్తిగా ఎత్తివేసింది.

## మహాకూటమి సంపూర్ణం!

❍ మహాకూటమిలోనే తెరాస ❍ 9 లోక్‌సభ...45 అసెంబ్లీ? ❍ చంద్రబాబు ఇంటికి కేసిఆర్ ❍ నారాయణ, రాఘవులు మధ్యవర్తిత్వం ❍ అవినీతి, రాక్షస కాంగ్రెస్‌కు ఏకైక ప్రత్యామ్నాయం మహాకుటమే ❍ 200కు పైగా సీట్లు సాధిస్తాం : చంద్రశేఖర రావు

మహాకూటమి సంపూర్ణమైంది! తెదేపా, వామపక్షాలతోనే పొత్తని తెరాస అధికారికంగా ప్రకటించింది. కాంగ్రెస్‌ను ఓడించేందుకు మహాకూటమితో కాంగ్రెస్ ఓటమి ఖాయమంటూ ఉద్ఘాటించింది. శనివారం తెరాస అధినేత కేసిఆర్ తెదేపా అధినేత చంద్రబాబు నివాసానికి వచ్చి పొత్తు విషయాన్ని ప్రకటించారు. ఈ కూటమి ఏర్పాటుతో తెలంగాణలో స్థానాలు సాధిస్తామని, కాంగ్రెస్‌ను మట్టి కరిపించి మహా విజయం సాధిస్తామని కేసిఆర్ ప్రకటించారు. గత ఎన్నికలప్పుడు కూడా అదే వసంత పంచమి రోజున పొత్తులు ప్రకటించామని, ఇప్పుడూ అదే ముహూర్తమని వందకు వందశాతం విజయం సాధిస్తామని ఉద్ఘాటించారు. కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి, అక్రమాలను, దుర్మార్గాలను అరాకట్టేందుకు మహాకూటమే సరైందని, ప్రజలు కూడా ఈ కూటమికి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తెదేపా అధినేత చంద్రబాబు మాట్లాడుతూ, "మహాకూటమిలోకి తెరాస చేరికను స్వాగతిస్తున్నాం. కాంగ్రెస్‌ను ఓడించాలన్న తెలుగువారి ఆకాంక్షకు అనుగుణంగానే ఇది జరిగింది." అన్నారు. రాష్ట్రంలో తిరుగులేని మెజార్టీతో గెలుస్తామని, కాంగ్రెస్ చిత్తు చిత్తుగా ఓడిపోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## గుం'టూరు'లో చిరంజీవి విసుర్లు



తెలంగాణ పర్యటనలో పవన్‌కళ్యాణ్ కల్లు తాగిన విషయాన్ని ఏదో పెద్ద తప్పుగా ఎత్తిచూపుతున్నారు. తమ ప్రాంతానికి వచ్చినవారికి కల్లుఇవ్వడం ఆ ప్రాంతీయుల సంప్రదాయం, సంస్కృతి. వారిని ఎగతాళి చేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. వ్యక్తిగత దూషణలకు ప్రజారాజ్యం దూరమని, ఇతరుల గురించి ఏవైనా అనదలుచుకుంటే బోలెడు, బొచ్చెడు ఉన్నాయన్నారు. అసెంబ్లీని రణరంగంలా మార్చేస్తున్న నాయకులు ప్రజలకు ఎలాంటి సందేశమిస్తున్నారో తెల్సుకోవాలన్నారు. ఏమార్చాలని చూస్తున్న వారిని ప్రజలు ఇకపై దూరంగా పెడతారన్నారు. ప్రజారాజ్యం వైపే ప్రజాతీర్పు అని పునరుద్ఘాటించారు.

## విశాఖలో ఆడంబరంగా ప్రారంభమైన డా.కె.ఎ.పాల్ 'ప్రజాశాంతి' పార్టీ కార్యాలయం



*జనవరి 8 విశాలాక్షినగర్, విశాఖ :*

డా.కె.ఎ.పాల్ విశాఖలో తన ప్రజాశాంతి పార్టీ కార్యాలయం ప్రారంభించారు. స్థానిక విశాలాక్షి నగర్‌లో గల బేతేల్ అసెంబ్లీ చర్చియే ప్రజాశాంతి పార్టీ కార్యాలయమైంది. డా.కె.ఎ.పాల్ ప్రెస్‌మీట్‌లో రాజశేఖరరెడ్డి ప్రభుత్వంపై అనేక విమర్శలు లేవనెత్తారు. సత్యం కంప్యూటర్ కుంభకోణంలో రాజశేఖర రెడ్డిదే ప్రముఖ పాత్రన్నారు. ప్రస్తుత కార్యాలయానికి అనుబంధంగా నగరంలోను కార్యాలయాలు ఏర్పాటు చేయాలన్న ఆసక్తిని కనబర్చారు. ప్రజాశాంతికి శాసనసభలో సుమారు 165 స్థానాలను కట్టబెట్టాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలాగే పార్లమెంట్‌లో 22 సీట్లొస్తేచాల న్నారు. పార్లమెంట్లో ఆసీట్లు సరిపోతాయా అన్న ఓ విలేఖరి ప్రశ్నకు కె.సి.ఆర్‌కు ఎన్ని ఉన్నాయి? వాటితో నే ఆయన ప్రభుత్వాన్ని, ప్రధాన ప్రతి పక్షాన్ని ఇరుకున బెట్టుట లేదాయని ఎదురు ప్రశ్నించారు. ప్రజాశాంతి పార్టీకి ఎలక్షన్లో ఆ మాత్రమైనా సీట్లొస్తేనే నియోజకవర్గానికి వందకోట్లు ఇస్తానన్నారు.తర్వాత ప్రాంతీయంగా కమిటీలు వేసారు. ఎవరైనా ప్రాంతీయవారీ లీడర్లగా ఉండాలంటే ఒక్కొక్కరు ఐదేసి వేలమందిని పార్టీలో చేర్చాలన్నారు. సభ్యత్వ నమోదుకై శ్రమించాలన్నారు. అందుకు తగిన రసీదు పుస్తకాలను సరఫరా చేసారు. ప్రస్తుత కార్యాలయం స్థానిక బేతేలు సంఘ నాయకులు పాస్టర్ గండి లూక్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించబడు తుందన్నారు. ప్రముఖ రేడియో మినిస్ట్రీ పరిచారకులు, బేతేల్ అసెంబ్లీ మినిస్ట్రీ వ్యవస్థాపకులు, తాడేపల్లి గూడెం వాస్యవ్యులైన గండి ఇశ్రాయేలు (లేటు) కుమారులే పాస్టర్ గండి లూక్ బాబు. చూడాలిమరి! ముందు ముందు రోజుల్లో కార్యాలయ నిర్వాహణ ఎలా ఉంటుందో? పాస్టర్ గండి లూక్ బాబు ఎంతవరకు పార్టీని బలోపేతం చేస్తారో?! (పార్టీ ప్రారం భోత్సవం నాడు జరిగిందే మీరింత వరకు చదివారు.)

### తర్వాతేం జరిగింది?

(మార్చి నెల సంచికల్లో ....)

## అతలాకుతలమైన ఆర్థిక వ్యవస్థతో మూత పడుతున్న అమెరికా బ్యాంకులు

ఒకే నెలలో 6 బ్యాంకులు మూతపడ్డాయి. ఆర్థిక ప్యాకేజితో అమెరికాను అధ్యక్షుడు ఒబామా ఎలా ఆదుకుంటాడో చూడాల్సిందే. అమెరికన్లు ఆయనపై పెట్టుకున్న నమ్మకాన్ని ఒబామా తప్పక నిలబెట్టుకుంటాడనే ఎక్కువ శాతం అమెరికన్లు భావిస్తున్నారు. ఉద్యోగాల్లో ఇక అమెరికన్లే అధిక శాతంగా ఉంటారన్నదే అధ్యక్షుడు బారాక్ హుసేన్ ఒబామా హామి.

# ★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరం

➠ఏడేండ్లశ్రమలని తరచుగా వింటుంటాం. దీనిపై బైబిలు వివరణేంటి?
➠సాక్ష్యమంటే ఏంటి? సాక్ష్యం ఎవరికోసం ఎవరివ్వాలి?
➠హేరోదు రెండు సంవత్సరాల్లోపు పిల్లల్ని ఏ కారణంచేత చంపాడు?
➠దేవుడు కనబడ్డాడని, మాట్లాడారని అనేకులు చెప్తుంటారు? ఆ మాటల్ని ఎంతవరకు నమ్మొచ్చు? ఈ విషయంపై బైబిలేమంటోంది?

**ఇటువంటి ప్రశ్నలు మునుపటి సంచికల్లో చాలా ఇవ్వబడ్డాయి, మీరు చదివారు. వాటన్నిటికి ఇకపై జవాబులు వరుసగా క్రైస్తవనాడులో మార్చి సంచిక నుండి వస్తాయి.** ***మిస్సవకుండా చదవండి. అనేకులకు తెలియపరచి బలపర్చండి. బైబిల్‌పై మీకేసందేహమున్నా మాకు వ్రాయండి.***




మీరు ప్రశ్నాజవాబులు పంపాల్సిన చిరునామా : **Y.KANAKA RAJU,** POST BOX - **1635,** AKKAYYAPALEM, VISAKHA-530 016

## న్యూలైఫ్ మినిస్ట్రీస్ డైరెక్టర్స్

# రెవ. **కులపతి నీలిమా** దంపతులు

# పాల్గొన్న యలమంచి... మండల పాస్టర్స్ ఫెలోషిప్

షెకిల్లపాలెం గ్రామంలో గల సి.ఒ.యం. చర్చిలో యలమంచిలి మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఘనంగా జరిగింది. స్థానిక సంఘ కాపరి రెవ. వి. యేసురాజు సహవాసాన్ని ఈ నెల పదో తేదీన ఏర్పాటుచేసారు. ముఖ్య అతిథులుగా నాసా సంస్థ అధిపతి రెవ. డా. సి.హెచ్. ప్రేమ్‌దాస్ కుమార్తె నీలిమ, అల్లుడైన రెవ. కులపతి విచ్చేసి పాస్టర్లను వాక్యంతోను, సహాయ సహకారాలతోను ఆదరించారు. ఫెలోషిప్ సుమారు 50 మంది దైవసేవకులతో ప్రారంభించడమైనది. న్యూలైఫ్ మినిస్ట్రీస్ పేరుతో వేంపాడులో రెవ. కులపతి, నీలిమా దంపతులు దేవుని సేవ చేస్తూ ఎందరో అనాథలను ఆదరిస్తున్నారు. ఆ విధంగానే ఫెలోషిప్‌లో పాల్గొన్న కాపర్లందరిని వారి వారి అవసరాల బట్టి ఆదరిస్తామని భరోసా ఇచ్చారు. రెవ. కులపతి నీలిమా దంపతులు యలమంచిలి ప్రాంతాన్ని రాబోవు కాలంలో ప్రభువు ఆశీర్వాదాలకు మరింత నోచుకొనేట్లు చేయాలనే ఆసక్తి కలిగి ఉన్నామని ప్రకటించారు. వారింతకముందు యలమంచిలోనే నివాసమేర్పరచుకుంటారని చెప్పిన విషయం క్రైస్తవనాడు పాఠకులకు విధితమే. ఆ విధంగానే నేడు ఆ దంపతులు ప్రభువు పరిచర్యయందు ఆసక్తితో యలమంచిలి మండల పాస్టర్స్ దంపతులనందరిని ఆదరించుటతో పరిచర్యలను మొదలిడినట్లేనని కూడినవారెందరో సాక్ష్యమిచ్చారు. రెవ.కులపతి నీలిమా దంపతులు ఉన్నత విద్యనభ్యసించినవారై యవ్వన ప్రాయమందే సేవకు తమను తాము అర్పించుకొన్న విధానం ఎందరికో మాదిరి. వారు ఎంతో ఉన్నత స్థితిలో నున్న వారైనను అందరితోను స్నేహభావంగా ఉండుట ఎన్నదగిందే. నాడు ఫెలోషిప్‌లో పాల్గొన్న సేవకుల దంపతులందరికి రెవ. కులపతి నీలిమా దంపతులు నూతన వస్త్రాలు బహుకరించారు. క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలందచేసారు. సేవకులను ఆదరించుటకు ముఖ్యకారణం.... ఆయా సేవకులద్వారా ఆయా ప్రాంతాల్లో ప్రభుని సేవ మరింత బలంగా జరగాలన్నదేనని ఎంతో వినమ్రంగా చెప్పారు రెవ. కులపతి నీలిమా దంపతులు. సేవ బలపడుటకు మరింత కృషి చేస్తామని తమ వంతుగా కాపర్లకు హామీ ఇచ్చారు. రాబోవు దినాల్లో యలమంచిలి మండల పాస్టర్స్ ఫెలోషిప్ మరింత ఏకభావనతో ముమ్ముందుకు సాగాలని తాము ఆశిస్తున్నామని చెప్పారు రెవ. కులపతి నీలిమా దంపతులు. అనంతరం స్థానిక కాపరి రెవ. యేసురాజు ఏర్పాటు చేసిన ప్రేమ విందులో పాల్గొని నాటి సహవాసాన్ని ఆశీర్వాదకరంగా ముగించారు. కార్యక్రమంలో పాల్గొన్నవారిలో యలమంచిలి సెంటినరీ బాప్టిస్ట్ చర్చి అధ్యక్షులు రెవ. టి.డి.యస్.కుమార్ తదితరులు పాల్గొన్నారు.


రెవ. టి.డి.యస్.కుమార్ — వేదికపై ఆసీనులైన రెవ. కులపతి నీలిమా దంపతులు

రెవ.కులపతి నీలిమా దంపతులు







**క్రైస్తవనాడు**
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

**ప్రకటనదారులకు మరియు చందాదారులకు**

| B&W | FULL PAGE | HALF PAGE | QTR. PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 4,500/- | 2,500/- |
| CENTRE PAGES | 5,000/- | 2,800/- | 1600/- |
| REAR PAGE | 8,000/- | 3,500/- | 2,000/- |

| COLOUR | FULL PAGE | HALF PAGE | QUATER PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 9,000/- | 5,000/- |
| CENTRE PAGES | 8,000/- | 4,500/- | 2,500/- |
| REAR PAGE | 16,000/- | 8,000/- | 4,500/- |

**ఫోన్స్ : 9346960601, 9490266640, 9292006116**

మీ మీ ప్రాంతాలకు వచ్చి సంవత్సర, అర్ధసంవత్సర చందాలు మరియు వ్యాపార ప్రకటనలు తీసుకోవాలనే మాకుంటుంది. కాని ఒక్కోసారి వీలుపడట్లేదు. కాబట్టి మీ ప్రకటనల వివరాలు మాకు ఈమెయిల్ లో పంపితే ప్రచురించగలం.ప్రకటించబడిన రేటు క్రింది ఇవ్వబడిన బ్యాంక్ అకౌంట్లో జమచేసి ఫోన్ చేయగలరు. చందాదారులు చందాలను అలాగే జమచేయవచ్చు. లేదా మీ సొమ్మును ఎం.ఓ./ డి.డి./ చెక్/ రూపాన మాకు పంపి సహకరించాలని మనవి. ICICI BANK, CURRENT ACCOUNT NO.: 631605 008664. మీ డబ్బుకు తగు రశీదు తప్పక పొందండి. వెంటనే క్రింద ఇవ్వబడిన నెంబర్లలో ఏదైనా ఒకదానికి ఫోన్‌చేసి నిర్ధారించుకోండి. ఫోన్ చేయుటవల్ల మన సంతోషం పరిపూర్ణమవుతుందని గుర్తెరగండి! చందాదారులు ఏ కారణం వల్లనైనా పేపరు అందకపోయినా లేక అడ్రసు మారినా మాకు తెలియజేయండి. వెంటనే పంపుతాం.

మీ పెళ్లి/ పుట్టినరోజు వివరాలు మాకు తెలియజేయండి.

**మీ ఫోటోలతో సహా వివరాల్ని శుభాకాంక్షలతో ఉచితంగా ప్రచురిస్తాం. వివరాలతో పాటు మీ చందా/ప్రకటన రశీదు జెరాక్సు కాపీ జతచేయడం తప్పనిసరి. రశీదు యొక్క జెరాక్సు కాపీ లేకుండా వచ్చినవి పరిగణింపబడవు. మీ ప్రకటనలు ఆంధ్రా అంతటా అనేక ప్రాంతాల్లో తెలుస్తాయని గమనించండి.**

సంవత్సర చందా : రూ. 200/-* అర్ధసంవత్సర చందా : రూ. 100/-*

*Address : Editor, **CHRISTAVANAADU,** 3-178, 5th Lane, Adarshnagar, Visakhapatnam-530 040.*
*Cell : 9346960601, 9490266640, 9393121588, 9866113513*

*ఉచితంగా శుభాకాంక్షలు ప్రకటించుకునేవారికి పై రేట్లు వర్తిస్తాయి.

**క్రైస్తవనాడు ఏజెంట్‌నని ఎవరైనా వస్తే పైన ఇవ్వబడిన నెంబర్లకు సంప్రదించాలని మనవి.**

గమనిక: మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి,భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు
★ గుర్తున్న వచనాలు పరిశుద్ధ గ్రంథమైన బైబిల్లోవి

**మీ ప్రకటనలు ఆంధ్రా అంతటా అనేక ప్రాంతాల్లో తెలుస్తాయని గమనించండి. 6 నెలలు లేక సంవత్సర కాంట్రాక్టుకు "ప్రత్యేక రిబేటుకై" ఎడిటర్‌ను సంప్రదించండి.**

క్రైస్తవనాడు పాత పేపర్లు మిస్సయ్యారా? 2008 జనవరి నుండి డిసెంబర్ వరకు గల పేపర్లు ఎ4 సైజులో (జెరాక్స్ కాపీలు) స్పైరల్ బైండింగ్‌తో పొందే అవకాశం కేవలం రూ. 350/- లకే!
*సంప్రదించండి:* 9490266640

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి :3 సంచిక: 12 1-15 ఫిబ్రవరి, 2009

# ఎవరు దరిద్రులు?!

లోకంలో ఆహారం, బట్ట, నీడ లేని వారే దరిద్రులని అనేకులు తలంచుట పరిపాటి. ప్రభుత్వం కూడా అనేక పథకాలతో బీదరికాన్ని రూపుమాపాలని తనవంతు ప్రయత్నం తను చేస్తుంది. ఈ విషయంలో మన రాష్ట్రప్రభుత్వం ఎంతైనా అభినందించదగినదే. బీదల్నే దరిద్రులుగా భావిస్తున్నవారెందరో. వారికంటే రోడ్లంట, స్టేషన్లలోను అడుక్కుంటున్నవారు మరీదరిద్రులని తలుస్తాం. అయితే వారు ఏమీ లేని దరిద్రులు. శారీరిక దరిద్రులు.అట్టివారిని ఆప్యాయంగా పలుకరించి సహకరించుటే మానవత్వం. లోకంలో గొప్పోళ్లంఅనుకున్నవారెందరో హృదయంలో ఆత్మీయ దరిద్రత గలవారిగా కనబడ్తారు! తమకున్న దానిలో కొంచెమైనా తమ తరంలో అవసరత కలిగిన వారికిస్తూ ప్రేమను కనబర్చువారి శాతం బహు స్వల్పమేనన్నది లోకవిధితమే. కొందరు ధనవంతులేమో అన్నీ ఉన్నాయని చెప్తూనే మాసికంగా అశాంతిని పొందుతునట్లు వింటుంటాం. ఇంకొందరిదేమో తాము వండుకున్నవే తినలేని పరిస్థితి. తింటే మరణానికి దగ్గరైనట్లే. రుచిలేని కూరలే వారికి శరణ్యం. ఇలా చెప్పుకొంటూ పోతే ఇటువంటి ఉదాహరణలు కోకొల్లలు. ఐశ్వర్యమంటే ధనమొక్కటేనా? కాదుసుమా! ధనసంపాదనలో పడి ఎందరో తమ యవ్వనాన్ని దానికి తగ్గట్టుగా అనుభవించలేక పోతున్నారు. కొంత స్థిరపడిన తర్వాత అనుభవించవచ్చులే అని ధనవ్యామోహంలో మునిగిపోతున్నారు. ఏవయసులో ముచ్చట ఆ వయసులో జరగాలన్నది మనం చిననాటి నుండి వింటున్నదే. ఆచరించుటకు ఆమాటలు అక్కరకు రావట్లేదన్నది అనేకుల జీవితంలో నిజం. జీవితం ఒక్కసారే. దాన్ని దాన్లానే గడపాలి. మనమేది చేయుట బిడ్డలు చూస్తారో ఆ బిడ్డలు అదే చేస్తారు. మనం హాయిగా ఏకాలానికి తగ్గట్లు ఆకాలంలో బ్రతుకు సాగిస్తే దాన్నే మన బిడ్డలు అనుసరిస్తారు. **మన బ్రతుకు కాలంలోనే ఎంతసంపాదించామన్నది కాకుండా మనతరానికి మనమేమి చేసామన్నది ఆలోచించుట అవశ్యం.** మనమలా చేస్తే అదే ఒరవడి మనకుటుంబాలు అనుసరిస్తాయనుటలో సందేహం లేదు. ఈ లోకంలోకి వస్తూ ఏమీ తేవట్లే. వెళ్ళేటప్పుడు తీసుకు వెళ్లాల్సింది ఎంతో ఉందంటోంది ఆధ్యాత్మిక చింతన. మనజ్ఞాపకాల్ని తర్వాత తరం వారికి గుర్తుగా ఉంచకపోతే మన బ్రతుక్కి ఈలోకంలో అర్థం పరమార్థం ఉందంటారా? మన జ్ఞాపకాల్ని కొన్నాళ్లైనా లోకంలో కనబడేట్లు మన తరమువారికైనా వీలునుబట్టి సహకరిద్దాం. వీలు ఉండట్లేదు అనకండి సుమా! వీలు కల్పించుకొని చేసేదే మనస్సుకి శాంతినిస్తుంది. మనకి గుర్తింపునిస్తుందని మరువకండి. మనం రోజూ దేవుణ్ని అడుగుతూనే ఉంటాము ఆయనిస్తారు కాబట్టి. మరి మనల్ని కూడా అడిగే వాళ్ళుంటే వారికి మనమిస్తుంటే మనజన్మ కూడా ఎంత ధన్యమైనట్లో!. అలా ఇచ్చుటే దేవుని స్వారూప్యత ఏమంటారు?!

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తమును.........మా కొరకు ప్రార్థించుడి" (2 థెస్స 3:1)

వై.కె.

ఎడిటర్‌కు వ్రాయాలంటే :
Y.KANAKA RAJU
POST BOX - 1635,
AKKAYYAPALEM
VISAKHAPATNAM-530 016

కార్యాలయానికి వ్రాయాలంటే:
CHRISTAVANAADU
POST BOX - 405,
WALTAIR R.S.
VISAKHAPATNAM - 530 004

## లోకోక్తులు

మనిషి పరిపూర్ణత ఆస్తులలో కాదు అతని స్వభావంలో కనిపించే విధంగా ఉండాలి.-ఆస్కార్‌వైల్డ్

స్నేహం చెయ్యడానికి ఒకటికి పదిసార్లు గమనించు ఆ స్నేహాన్ని వదులుకోవలసివస్తే వందసార్లు ఆలోచించు

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

## భూమిని గూర్చి

దేవుని మాట... శాస్త్రజ్ఞుల మాట..


బైబిల్ × సైన్స్ 43

"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్సు సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలియజెప్పటకు చేయు ప్రయత్నమే ఈ "దేవునిజ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్దేశము.

**★ ఆయన వాటిని నిత్యస్థాయువులుగా స్థిరపరచి యున్నాడు; ఆయన వాటికి కట్టడ నియమించెను; ఏదియు దాని నతిక్రమించదు.**

*(గతసంచిక తరువాయి....)*

మరి అంత చలిలో, మంచు కింద నీళ్ళు ఎలా ఉన్నాయి? భూగర్భంలో ఉండే వేడిమి, వాతావరణంలోకి తప్పించుకుపోకుండా పైన ఉన్న మంచే ఒక దుప్పటిలాగా నిరోధించడం ఒక కారణం. అలాగే అంత మంచు కలిగించే ఒత్తిడికి నీటి ఘనీభవనస్థానం తగ్గిపోవడం కూడా ఒక కారణం. ఈ నదులు, సరస్సులలో నీటి ప్రవాహం హెచ్చుతూ, తగ్గుతూ ఉంటుంది. ఆ నీరంతా అంటార్కిటికా చుట్టూ ఉండే దక్షిణ మహా సముద్రంలోకి చేరుతూ ఉంటుంది. వీటిలో వోస్తోక్ అని పేరు పెట్టిన ఒక సరస్సయితే ప్రపంచంలోకెల్లా అతి పెద్దది. 225 కిలోమీటర్ల పొడవు, 48 కిలోమీటర్ల వెడల్పుతో ఉండే దీని లోతు 3000 అడుగులు ఉంటుంది. ఈ నదులు, సరస్సులన్నీ కూడా కొన్ని లక్షల సంవత్సరాలుగా మంచు పొరల కిందే ఉండిపోయాయి. అయినా వీటిలో కొన్ని సూక్ష్మజీవులను కనుగొన్నారు. వీటికి సూర్యరశ్మి అందదు కాబట్టి రసాయనాలు, మినరల్స్ మీద ఆధారపడి జీవించడాన్ని అలవాటు చేసుకున్నాయి.



వీటిని పరిశీలించడం ద్వారా మార్స్, జూపిటర్‌లాంటి గ్రహాల్లో ఉన్న మంచులో ఉండగలిగే జీవులపైన, భూమి మీద జీవం ఎలా ఆవిర్భవించిందనే అంశంపైన, అవగాహన కలుగుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అలాగే భూతాపం (గ్లోబర్ వార్మింగ్), ప్రపంచవ్యాప్తంగా సముద్రమట్టాలపై ఏర్పడే ప్రభావాలు లాంటి విషయాలను కూడా కొత్త కోణంలో పరిశీలించవచ్చని చెబుతున్నారు.

### అంటార్కిటిక గూర్చి ఆశ్చర్యం కల్గించే సంగతులు

ప్రపంచంలో అయిదో పెద్ద ఖండమైన అంటార్కిటికా సంగతులన్నీ వింతగానే ఉంటాయి.

❑ భూమి మొత్తం మీద వుండే మంచులో 90 శాతం, మంచి నీటిలో 70 శాతం ఇక్కడే ఉన్నాయి!

❑ అంటార్కిటికాలో ఉన్న మంచంతాకలిగిపోతే ప్రపంచవ్యాప్తంగా అన్ని సముద్రాల మట్టాలు 200 అడుగుల ఎత్తు పెరిగిపోతాయి!

(వచ్చే సంచికలో...)

సేకరణ, వివరణ: వై.ఎల్.రవిరాజు

**క్రైస్తవనాడు మీకు క్రమంగా రావట్లేదా?! అయితే మీ చందాలను / ప్రకటన రుసుములను వెంటనే కార్యాలయానికి పంపి రెగ్యులరైజ్ చేయించుకోవాలని తెలియజేస్తున్నాం.**

క్రైస్తవనాడు ఉచితంగా పొందే పత్రిక కాదని గమనించండి

గమనిక : మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి గమనించగలరు.

★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును.

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాను కట్టి సహకరించండి

క్రైస్తవనాడులో ప్రచురించబడే రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు.

**క్రైస్తవులకో విన్నపం!** మీ సహకారం దేవునికి తెలిస్తే చాలు లోకానికి తెలియక్కర్లేదన్న భ్రమలో జీవించకండి. క్రీస్తు సేవలు బహిరంగంగానే చేయాలి. ఆ సేవలు లోకాన ఘనంగా ప్రకటించాలి, ప్రచురించబడాలి. అవి చదివిన అనేకులు పురిగొల్పబడి సేవ చేస్తారన్నది గమనించండి. తద్వారా సేవ మర్కొకువగా విస్తరించబడుతుంది.

ఇది దేవుని చిత్తం.

**మీ సేవలు సహకారాలు రహస్యమన్న బోధ సాతాను సంబంధీకులది. అది సాతాను ఎక్కుపెట్టిన అస్త్రం.**

ఆ అస్త్రానికి మీరు బలికాకూడదన్నదే మా కోరిక. దీనిపై లేఖనాపూర్వక వివరణ కావాలంటే క్రైస్తవనాడు పేపర్లు పాతవి మరియు కొత్తవి రప్పించుకొని చదవండి. అనేక ఆశ్చర్యకర నిగూఢ మర్మాలు తెలుస్తాయి. మిమ్మల్ని ఆశ్చర్యపరుస్తాయి -క్రైస్తవనాడు

బ్రదర్ ఎం.ఎ.పాల్ పాస్టర్ ఆధ్వర్యంలో సిస్టర్ మేరీ మార్గరెట్ తెలుగులో అనువదించిన జెకర్యాన్ టానీ ఫోమమ్ అనుభవంలో జనించిన రచన

# విజయవంతమైన ప్రార్థనకు మార్గము

*(గతసంచిక తరువాయి...)*

## దేవుని చిత్తాన్ని గుర్తించడం

విశ్వాసి ప్రార్థన చేస్తే ఉండగా దేవుని చిత్తం కనుగొనేటప్పుడు తాను తన జీవితంలో పరిశుద్ధాత్మునికి లోబడాలి. తద్వారా :

1) ఏలయనగా విశ్వాసి తన స్వార్థాన్ని విడిచిపెట్టి దేవుని చిత్తాన్ని హృదయ పూర్వకంగా ప్రేమిస్తాడు.

2) విశ్వాసి దేవుని చిత్తమును ప్రేమించడమే కాక దేవుని చిత్తమును తన సొంత ఉద్దేశంగా మార్చుకొని అములు పరుస్తాడు.

ఇప్పుడు కేవలం దేవుని సంపూర్ణ చిత్తం ఉంది. కనుక ఈ చిత్తం స్థాపించుట కొరకు ప్రార్థనలో యెడతెగక కొనసాగవలెను. ఎందుకంటే దేవుని చిత్తము మంచిది, సక్రమమైనది. పరిస్థితుల ప్రభావం వలన దేవుడు తన చిత్తమును మార్చుకోజాలడు. రోజు తరువాత రోజు నెల తరువాత నెల సం... తరువాత సం... దేవుని యొద్దనుండి జావాబు వస్తుంది అనే నిశ్చయతతో ప్రార్థించాలి. ఎందుకంటే ఇది దేవుని అనుమతి పొందింది. - "నా ఆలోచనలు నిలుచు ననియు, నా చిత్తమంతయు నెరవేర్చుకొనెదననియు చెప్పుకొనుచు, ఆది నుండి నేనే కలుగుబోవు వాటినితెలియజేయుచున్నాను. పూర్వ కాలమునుండి నేనే ఇంక జరుగని వాటిని తెలియజేయుచున్నాను.'' - (యెషయా 46:10). దేవుడు తన చిత్తమును జరిపించకుండా ఎలా ఉండగలడు? యదార్థంగా ప్రార్థించే పరిశుద్ధుడు ఎవరంటే రాత్రి పగలు రోదిస్తూ తండ్రీ! నీ చిత్తం ఈ విషయంలో ఎంత ఖరీదయిన దయినా నెరవేర్చబడాలి అని ప్రార్థించే వారే!

## దేవుని చిత్తము కొరకు భారము కలిగి ఉండుట

దేవుని చిత్తము తన ఉద్దేశము ఒకటైన విశ్వాసి కేవలం ఆ అవగాహన కలిగి ఉంటే సరిపోదు దేవుని చిత్తము నెరవేరులాగు ఒక ప్రత్యేక భారం కలిగి ఉండటానికి అడిగి పొందుకోవాలి. ఈ భారం అతని హృదయంలో ఉన్నప్పుడు అతని ఆత్మలో దేవుని చిత్తమును గూర్చిన బరువు నిండి ఉంటుంది. అలాంటి ఆత్మ కలిగి ఉన్నప్పుడు నిగ్రహించుకో లేనంతగా ప్రార్థనా భారం కలిగి ఉంటాడు. అప్పుడు అతడు చేసే ప్రార్థన ఎంతో అవసరం అనిపిస్తుంది. బరువు వదిలించుకోకుండా ఎవరు మామూలుగా ఉండలేరు కదా! కనుకనే ఆభారం నెరవేరేంతవరకు ప్రార్థన చేస్తారు.

## దేవుని చిత్తాన్ని కోరుకోవటంలో సరయిన స్పందన

కొన్నిసార్లు దేవుని చిత్తాన్ని నెరవేర్చాలనే ఉద్దేశ్యం కలిగి ఉన్నవిశ్వాసి తన సొంత కోర్కె, దేవుని చిత్తం ఒకేలా ఉండటం గమనిస్తాడు. అలాంటి స్థితిలో ఉన్నప్పుడు అతనికి దేవుని చిత్తపు నెరవేర్పు గురించిన ఆలోచన నష్టంగా అనిపించదు. అతనికి దేవుని చిత్తాన్ని తెలిసికొని, దానిని గురించి ప్రార్థించి, అది నెరవేరాలనుకోవటంలో తన రహస్య ఉద్దేశాలు, శరీరపు కోర్కెలు నెరవేరటానికి అనుకూల వాతావరణము కలిగి ఉంటాడు. ఇది చెడు అభిప్రాయమును కలగి ఉండటం. అటువంటి వ్యక్తి దేవుని సంతృప్తి పరచలేడు. అతని ప్రార్థనలో బలముండదు. దేవుని సంతృప్తి పర్చే ప్రార్థన చేయక ముందు దేవుని మహిమార్థమై ఆయన చిత్తాన్ని తెలిసికోవాలి. ఈ విషయంలో అతనికి ఏ స్వార్థము ఉండకూడదు. మనము దేవుని చిత్తప్రకారము ప్రార్థన చేస్తున్నామని గమనిస్తున్న ప్రజలు మనం ఎంతో

క్రైస్తవనాడు పాఠకులకు ప్రత్యేకం

ఆత్మీయంగా ఉన్నామనుకుంటే అది దేవుని ముందు చాలా నష్టదాయకమై ఉంటుంది. సరిగ్గా ప్రార్థించాలంటే సరిగ్గా ఉండటం అవసరం. పాపాన్ని కడిగే రక్తాన్ని గురించి తెలిసికోవడం ఎంత ముఖ్యమో! "మనం లేక నేను అనే దానిని'' లయపర్చే శిలువను గురించి కూడ అంతే ఎరిగి యుండాలి.

## ప్రార్థనలో వేచియుండుట

ప్రార్థనలో వేచియుండుట అనే ప్రాముఖ్యమైన అంశమునకు ఎన్నో కారణములు కలవు. దేవుని చిత్తము యొక్క ప్రత్యక్షతను పొందు సిద్ధపాటు అన్నిటికన్న ముఖ్యమైనది. దానితో పాటు ఇతర కారణాలు కూడ ఉన్నాయి.

## దేవునితో మాట్లాడుటకు సిద్ధపాటు కొరకు వేచియుండుట

సొలోమోను టానీఫోమమ్ మా తండ్రిగారు. ఆయన నేను మంచి స్నేహితులం. అది తండ్రీ బిడ్డల సంబంధం కన్న అతీతమైంది. మా మధ్య దాపరికము లేమి లేవు. నా మనసులో ఉన్నదంతా ఆయనకు చెప్పే వాడిని. మేము ఒకరికొకరము ఎంత చనువుగా ఉన్నా నేను ఆయనకు కుమారుడినని నాకు ఆయన తండ్రి అని నేను ఎప్పుడు మర్చిపోలేదు.



బ్రదర్ ఎం.ఎ.పాల్ పాస్టర్

గౌరవించడం మానలేదు ఎప్పుడు ఆయన వద్దకు పరుగెత్తుకుంటూ వెళ్ళి అజాగ్రత్తగా గానీ, అగౌరవంగా గాని మాట్లాడలేదు. ప్రేమతో, గౌరవముతో ఆయనను సమీపించి ఆయన నాతో మాట్లాడమని చెప్పేంతవరకు ఆయన సమీపంలో చాల గౌరవంగా ఉండే వాడిని ఆయన ఆఖరి దినాల్లో కూడ మా మధ్య ఉన్న సంబంధం ఎంత బలపడినప్పటికీ నాకు లోక సంబంధ ఘనత వచ్చినప్పటికీ ఆయన పట్ల నేను గౌరవంగానే ఉన్నాను.

క్రీస్తు యేసులో ఆయన మనకు నిత్యుడగు తండ్రి అయ్యాడు. నిత్య పరిశుద్ధుడు తండ్రీ కుమారుల సంబంధాన్ని మనతో కలిగి ఉండటానికి మన కోసం తనను తాను తగ్గించుకొని మనలను ప్రేమించాడు. క్రీస్తులో మనకు పరిశుద్ధత దయచేసినాడు. మన మెప్పటికీ దేవునితో సమానులము కాలేము.

(ఇంకావుంది)

ఆయనక (యేసు) రాజులకు రాజును ప్రభువులకు ప్రభువు. ప్రకటన 19:16

క్రైస్ట్ ద కింగ్ ఆఫ్ కింగ్స్ మినిస్ట్రీస్ నిర్వహించు

యేసుతో మూడు దినములు

రారాజు క్రీస్తు ప్రేమ పండుగలు

తేదిలు : 2009 ఫిబ్రవరి
23,24,25 ప్రతిరోజు
సా॥ 6 గం॥లకు ఉ॥ 10గం॥లకు

క్రైస్ట్ ద కింగ్ ఆఫ్ కింగ్స్ మినిస్ట్రీస్ వారి గ్రౌండ్స్, హీరోహోండా షోరూమ్ ప్రక్కన, అచ్యుతాపురం

పాస్టర్ యం. సుధాకర్ గారు (స్టూవర్టుపురం)

రెవ. డా॥ యం. దేవదాసు గారు

శ్రీమతి యం. సరోజిని దేవదాసు గారు

స్థలం : టూ వర్ల్డ్స్ పబ్లిక్ స్కూల్, ఆవసోమవరం

ఆలయ ప్రతిష్ఠత ఆరాధన మరియు సంఘ కాపరుల

సదస్సు : 23వ తేది ఉ॥ 10 గం॥లకు

యౌవ్వనస్థుల సదస్సు : 24వ తేది ఉ॥ 10 గం॥లకు

స్త్రీల సదస్సు : 25వ తేది ఉ॥ 10 గం॥లకు

ప్రతేక వాక్యవర్తమానికులు విదేశి దైవజనులు మరియు అభిషక్తులు

Colleen & Daniel Browell,
Doris & Thomas Fumagali,
Patricia & Scotta Pope

ఆహ్వానించువారు :
రెవ. పాస్టర్ యం. సుభాకర్ మరియు
సంఘ సభ్యులు, స్పిరిట్ ఆఫ్ క్రైస్ట్ కమ్యూనిటి చర్చ్

సేవలో పాలిభాగస్తులవాలనే ఆసక్తి గలవారికి

**క్రైస్తవనాడు ఆహ్వానం..**

**రండి! మీ సహకారం పెట్టుబడి రూపాన మార్చండి!!**

క్రైస్తవనాడు మరింత విస్తరించాలనే ఆసక్తి కలిగి ఉన్నాం. దానికి మీ సహకారం అవసరం. కాబట్టి అవకాశమున్నవారు తమ స్పందనను తక్షణమే తెలియజేయగలరు. మీమీ ప్రాంతాల్లో ఏజెన్సీకై తగిన సొమ్ము మాకు చెల్లించి ఏజెన్సీని పొందగలరు. తద్వారా మీరూ మాతో పాలివారై లబ్ధిపొందగలరని ఆశిస్తున్నాం. ఆ విధంగా మనం కూడి దేవుని ఘనమైన వాక్య విశేషాల్ని అందరికీ చేరువయేట్లు చేయగలం. దేవుని జతపనివారలంగా ప్రభువిచ్చు మేలులను పొందుతూ అనేకులకు ఆదర్శవంతులమై, ఆచరణీయంగా మనల్ని మనం ప్రభువు పనిలో కట్టుకుందాం! లోకానికి కనబర్చుకొందాం!! మరెందరో మన ద్వారా ఆనందంగా జీవించేందుకు మన వంతు ప్రయత్నం మనం చేద్దాం!!! దేశ సౌభాగ్యంలో క్రైస్తవనాడు, తద్వారా మనం భాగస్వామ్యులమై అనేకులకు పని కల్పిస్తూ సంతోషిస్తూ ప్రభువు పనిలో జతపనివారమై పరలోకం పొందుటకు సిద్ధపడదాం. అంతమువరకు ఆయనే మనలను సరిచేయును. దేవుడు అట్టి కృపను సదాకాలం మనకు దయచేయును గాక. _ ఎడిటర్

★ యెహోవాయందు నమ్మకముంచువాడు వర్ధిల్లును



SAHITHI CERAMICS
ALL WALL & FLOOR TILES
SANITARY WARE
#48-1-22/2, Srinagar, Near Ramatalkies, Visakhapatnam-16
Phones : (0891) 2715080, 2714780, 2729880, 6455880,
Mobile : 9346668023, 9347088997

# అమాయక క్రైస్తవులపై హింస అన్యాయం! కాదనగలవారెవరు?!

**మిమ్ములను, చంపు ప్రతివాడు తాను దేవునికి సేవచేయుచున్నాడని అనుకొను కాలము వచ్చుచున్నది. వారు తండ్రినిని (దేవుని) నన్నును తెలిసికొనలేదు గనుక ఈలాగు చేయుదురు - యేసుక్రీస్తు.**

*సాటి భారతీయులకు*! మనం ముందుగా లోకం దృష్టిలో భారతీయులం. చిన్నిప్పటినుండి భారతీయులు నా సోదర సోదరీమణులనే నేర్చుకున్నాం. కుల,మతాల ప్రాతిపదికనే చదువుకున్నను ఒకే జెండాకు వందనం చేసాం. ఒకే జాతీయగీతం పాడుకున్నాం. భారతదేశం నామాతృభూమనే నేర్చుకున్నాం. స్కూళ్ళలో, కాలేజీల్లో ఒకే డ్రస్సుకూడా వాడి మనమంతా ఒక్కటే అన్పించుకుంటూనే పెరిగాం. ఆయా స్కూళ్ళ యూనిఫాంలలో అందర్లో మనల్ని గుర్తించడానికి మన తల్లిదండ్రుల వెదుకులాట మనమింకా మర్చిపోలేం. అప్పట్లో మనం శ్రీనివాస్, యాసీన్, అబ్రహాము అని సంతోషంగా ఒకర్నొకరు అప్యాయంగా పిలుచుకున్నాం. ఏ బేధాలు లేకుండా గడిపాం. అప్పుడామత భేదాలు మనకసలు తెలియనివి. అప్పట్లో మనందరివి వికసించి గుభాళించవలసిన హృదయాలు. అవన్నీ అప్పుడే మరచిపోయినవారే ఈ మారణకాండలకు ఒడిగట్టగలరు. అప్పట్లో తెలియని మతబేధాలు ఇప్పుడెవరు నేర్పుతున్నారు? ఎందుకు నేర్పుతున్నారు? వాటి ద్వారా జరిగే పర్యవసానం ఏంటి? ఒక సారి ఆలోచించండి! దేశంలో మత స్వాతంత్ర్యం ఉంది. ఎవరికి నచ్చిన మతాన్ని వారనుసరిస్తారు. రాజ్యాంగాన్ని బట్టి అలా మతాన్ని మార్చుకొనుట నేరమని చెప్పలేరు. కాబట్టి దేశంలో ఉంటూ దేశసార్వభౌమత్వాన్ని గౌరవించకపోతే ఎలా?! చిన్నప్పటి నుండి యుక్తవయసు వచ్చేవరకు నేర్చుకొన్న చదువు వారికేం నేర్పినట్లు? వారేం నేర్చుకొన్నట్లు? నేడు ఎవ్వరో అర్థం పర్థంలేని సిద్ధాంతాలతో వచ్చి మత విద్వేషాన్ని ఎగ్గొడితే వారికి తలొగ్గడమేనా? సిద్ధాంతాలేవైనా మనిషిని సక్రమ మార్గంలో నడపాలేగాని వక్రమార్గాల్లో కాదు. పైన చెప్పినట్లు స్కూల్లో చదివిన బాల్యమిత్రుడైన అబ్రహామును ద్వేషంతో శ్రీనివాస్ చంపగలడా? కనీసం కొట్టగలడా. కొట్టనివ్వదు బాల్య స్నేహం. నేడు ఒరిస్సాలోను, కర్ణాటకలోను ఇతర ప్రాంతాల్లో ఉన్న క్రైస్తవులు అలాంటి అబ్రహములుకాదా? ఒకసారి ఆలోచించాలి! వారూ తమతో కలసి మెలసి జీవించినవారు కారా? ఎక్కడో ఎవరికో ఎందుకో ఏదో జరిగిందని విచక్షణారహితంగా సాటిమానవుల్ని హింసించదగునా? క్రైస్తవులు కనీసం సాటి మానవులైనాకారా? ఎక్కడేం జరిగినా అందున్న నిజానిజాలు వివేచించనవుసరం లేదా? క్రైస్తవులుగా మారిన వారు ఎక్కడైనా ఎదుటివార్ని హింసించినట్లు కనబడుట బహుకష్టం. హింసించుటకే "మనస్సొప్పని" వారు చంపగలరా? ఆలోచించాలి. క్రైస్తవుల్లో నూటికి 99 శాతం ఈకోవకు చెందినవారే. మనదసలే ఆథ్యాత్మికంగా బలంగా ఉన్నదేశం. అటువంటి దేశంలో క్రైస్తవులైన వారు అసలే ఎవర్నీ ఏమీ అనరు. వారి జీవితాల్ని దగ్గర్నుండి గమనించేవారు ఎవరైనా చాలా సుళువుగా తెలుసుకోగలరు. కావాలంటే పరీక్షించుకోవచ్చు. అపుడు మీకే నిజానిజాలు తెలుస్తాయి. <u>ప్రభువును, ఆయన మానవాళికై చేసిన రక్షణాబోధను విని పరీక్షించి, తమ జీవితాల్లో దాన్ని అన్వర్తించుకొని మనస్సు ఆయనమార్గం వైపు మార్చుకొన్న వారే క్రైస్తవులుగా పిలవబడుతున్నారు. వారి జీవితాల్లో కల్గిన మార్పును స్పష్టంగా లోకం చూడగలదు. లోకంలో వారు క్రీస్తుకు సాక్షులు. క్రీస్తును అంగీకరించక మునుపు జీవితానికి, అంగీకరించిన తర్వాత జీవితానికి గల వ్యత్యాసాన్ని లోకం సులువుగా గుర్తించగలదు. దేవుని వలన, వాక్యం వలన పిలుబడి మారు మనస్సు పొంది యేసుక్రీస్తుకు సాక్షులైనవారే క్రైస్తవులని మీరు గుర్తించాలి. క్రీస్తును అంగీకరించిన ఎందరో దొంగలు, ఫ్యాక్షనిస్టులు, హంతకులు, మరెన్నో రకాల అక్రమమార్గాల్లో జీవించినవారు మార్పుచెందుట లోకవిదితమే! అలా వారు మార్పు చెంది తమలా మరెందర్నో మారమనుట తప్పెలా అవుతుంది?</u> యేసుక్రీస్తు తన తదనంతరం తన శిష్యుల్ని ఆయనమార్గాన్ని గూర్చి ప్రకటించమన్నట్లు బైబిల్లో ఉంది. దాన్నే క్రైస్తవులు పాటిస్తున్నారు. క్రీస్తు మాటచొప్పున నేడు క్రైస్తవులు ఆయన మార్గాన్ని లోకానికి విశదపరుస్తున్నారు. అట్టి స్థితిలో శ్రమలొస్తాయని ప్రభువు ముందే చెప్పారన్న లేఖనమే పైన మీరు చదివింది. శ్రమలన్నవి రాక తప్పదు కాని అవి ఏమీ ఎరుగని దుష్టులనుండైతే పర్వాలేదు. సిద్ధాంతాలను అనుసరిస్తూ వాటిని అమలుచేస్తున్నామంటున్న వారివలన వస్తే ఎలా? సిద్ధాంతాలను అమలు పర్చువారు దుష్టత్వం నిండిన వారిగా మారొచ్చా? సిద్ధాంతాలను ఎవరైనా సామరస్యంగానే అమలు పర్చుకొనుటకు ప్రయత్నించాలి. అల్లర్లకు పాల్పడరాదు సుమా!

ఈ మధ్యకాలంలో జరిగిన అల్లర్లను భారతీయులెందరో ఖండించారు. వారందిరికి కృతజ్ఞతలు. అందరూ ఖండించే స్థితికి దేశం రావాలి. అదేమతమైనా, ఏమార్గమైనా, మరింకేదైనా సరే సాటి భారతీయుల్ని భారతీయులే చంపుట ఎంతవరకు న్యాయం? ఆలోచించాలి. నేడు అనేక కుటుంబాల్లో క్రైస్తవులుగా మారిన వారున్నారు. అంతెందుకు నేనే ఉన్నాను. నేను క్రైస్తవునిగా మారాను. నా అక్క, అన్న, స్నేహితులెందరో మారలేదు. ఇక్కడేఇతరరాష్ట్రాల్లోజరిగినట్ల జరిగితే వారందరూ నన్ను నాకుటుంబాన్ని నాశనం చేయుటకు మా కుటుంబం పైకి దండెత్తి వస్తారా? రారు కదా! ఆలాగుననే లోకంలో అందరూ ఒకే కుటుంబీకులం అనుకుంటే ఇక మరణకాండలకు చోటెక్కడ? ఆలోచించాలి. నా కుటుంబీకులైనా నా స్నేహితులైనా నాలో కన్పడే మార్పునే ఇష్టపడతారు, ఇష్టపడాలి కూడా. మార్పుచెందుతూ అట్లాంటి వారెందర్నో మార్పు చెందించుటకు ప్రయత్నిస్తున్న క్రైస్తవుల "మంచి క్రియల్ని" ద్వేషింపతగునా? చెడ్డ క్రియలు చేసేవారిని ప్రభుత్వమే శిక్షిస్తుంది. మంచిని ఎవరు ద్వేషిస్తారు? మంచిని ద్వేషించే స్థాయికెళ్ళారంటే వారెలాంటి వారైయుంటారో నేను మీకు ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. లోకంలో భారతీయులకున్న అథ్యాత్మిక విలువలు అజరామరమైనవని మరువరాదు సుమా! వాటినలాగే కాపాడుతూ మంచిని పెంచి పోషిస్తూ కలసి మెలసి జీవించుట మేలు కదా. పాపులను పిలువచ్చితినని పలికిన యేసుమాటను బట్టి క్రైస్తవులైన అనేకులు మీ ఎదుట ఇప్పుడెటువంటి జీవితం గడుపుతున్నారో ఒక సారైనా పరీక్షించిచూడండి. ఇదే మీకందరికి నా విన్నపం. మార్పు కన్పడితే సహకరించండి! వారి మార్పుకు కారణాలేంటో ఆలోచించండి!! వీలున్నంతమట్టుకు ఇష్టపడితే ఆచరించండి!! యేసుక్రీస్తును అనుసరించుట కులం మారుట, జాతి మారుట, మతం మారుట, కాదని కేవలం మనసు మారుటేయని గుర్తించండి!! గ్రహించండి!! ఆదరించండి!!! <u>తండ్రియైన దేవునిని బట్టి మనదంతా ఒకే కుటుంబం - అది జగమంత కుటుంబం; ఒకే కులం - లోకులం; ఒకే మతం - జనహితం, అందరికి సమ్మతం; ఒకే మార్గం - తిన్ననిదైన దేవుని మార్గం.</u> నాస్తికులకు దేవుడంటే నప్పకపోయినా చెడు మార్గానున్నవారు మంచిగా మారాలనుటను వారూ సమర్థించకమానరు. అది ఏ రూపంలో జరిగినా అందరికి అమోదమే. అదే దేవుని రూపేణా అయితే అభ్యంతరమెందుకు? మొత్తానికి మనిషి మనిషిలా బ్రతకాలి, మానవత్వం కనబర్చాలి. ఈ విషయంలో నిన్నువలె నీపొరుగు వానిని ప్రేమించాలన్న యేసుక్రీస్తు బోధ ఎంతైనా అనుసరణీయమే. అందరూ అనుసరిస్తే లోకంలో అశాంతికి, అభద్రతకు చోటెక్కడ? <u>పరలోకాన్ని భూలోకంలోనే చూడగలం. అదే "దేవుని రాజ్యం". ఆ రాజ్యానికే మా ఆరాటం. మా బ్రతుకుపోరాటం. ఇది ముమ్మాటికి యధార్థం! అక్షర సత్యం!! మీ కొరకు మేం ప్రార్థించుట నిజం. *మిమ్మును హింసించువారికొరకు ప్రార్థించుడి అన్న యేసు మాటలే మాకు శిరోధార్యం. మా కడమట్టుకు ఆచరణీయం.*</u>


## ప్రతీనెల విశాఖలో...

రెవ. డా. **పి.జె. స్టీఫెన్‌పాల్**

**ప్రసంగాలు!**

**ఆఖరి శనివారం**

**కళాభారతి ఆడిటోరియం**

మద్దిలపాలెం

**సా॥ 6 గం॥ల నుండి**




## ఇదో దుర్దినం : సురేష్‌రెడ్డి



*హైదరాబాద్ :* 'నా జీవితంలో ఇదో దుర్దినం, శాసనసభలో బుధవారం జరిగిన సంఘటనపై సిగ్గుతో తల దించుకుంటున్నా, ఈ దుర్ఘటన పట్ల రాష్ట్ర ప్రజలను క్షమాపణ కోరుతున్నాను' అని శాసనసభాపతి కేఆర్ సురేష్‌రెడ్డి అన్నారు. శాసన సభ తుది సమావేశాల చివరి రోజుల్లో ప్రజలకు ఎలాంటి సందేశం పంపుతున్నామో ఆలోచించుకోవాలని చెప్పారు. ఉదయం సభలో సభ్యులు వ్యవహరించిన తీరు చూసి సభను వాయిదా వేసి ఛాంబరుకు వెళ్లిపోయానని విలేఖరులకు తెలిపారు. 'సస్పెండ్ చేయడం, ప్రతిఘటించడం, పట్టింపులకు వెళ్లడం సాధారణం. కానీ దానికి భిన్నంగా జరిగిన సంఘటన బాధకలిగించింది. సభ్యులు సస్పెండైన తర్వాత గౌరవంగా బయటకు వెళ్తారు. సభ్యుల పేర్లను చదివాక కూడా బయట వెళ్లకుంటే మార్షల్స్ వచ్చి బయటకు పంపిస్తారు. విపక్షసభ్యులు బయటకు వెళ్లకుండా ప్రతిఘటించారు' అని తెలిపారు. సభలోకి ఎవరు వచ్చారు. సభలో ఏమైంది అనే అంశాలపై విచారణ చేయిస్తామన్నారు. బాధ్యులు మార్షల్స్ అయినా, ఎమ్మెల్యేలైనా చర్యలు ఉంచాయని స్పష్టంచేశారు. శాసనసభ ప్రత్యక్ష ప్రసారాలే ఇలాంటి సంఘటనలకు కారణమన్న వాదనపై స్పందిస్తూ.. ప్రత్యక్ష ప్రసారాలను నిలిపివేసే అంశంపై నిర్ణయం తీసుకోలేదని సురేష్‌రెడ్డి చెప్పారు.

## తెలుసుకుందాం!

★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును

### సైన్స్

- కృత్రిమ ఉపగ్రహం భూమ్యాకర్షణ శక్తిని అధిగమించి తన కక్ష్యకు చేరుటకు పట్టుకాలం 11.3 కి.మీ.
- నవ గ్రహాలలో అందమైన గ్రహం నీటిలో తేలియాడే గ్రహం శని.
- సముద్ర ప్రవాహాలు, పవనాలు తమ మార్గంనుంచి అవర్తనం చెందడానికి కారణం భూ భ్రమణం.
- మృతి చెందిన నక్షత్రాలను బ్లాక్‌హోల్స్ అంటారు.
- భూమి సంపూర్ణ వ్యాసం 510,100,500 కి.మీ.

### రాజ్యాంగం

- ఆర్థిక సంఘం తన నివేదికలను రాష్ట్రపతికి సమర్పిస్తుంది.
- ఇండియాలో అమల్లోనున్న కార్యనిర్వాహణా విధానం బ్రిటన్ మంత్రి మండలి విదానాన్ని పోలి ఉంది.
- న్యాయసమీక్షవిధానాన్ని అమెరికా రాజ్యాంగ నుంచి స్వీకరించారు.
- మన రాష్ట్రంలో మండలవ్యవస్థను 1986 లో అమలు పరచారు.
- ఉపరాష్ట్రపతి తాత్కాలిక రాష్ట్రపతిగా 6 నెలలు బాధ్యతలు నిర్వహిస్తారు.

### భారతీయం

- భారతదేంలో రాగిని అత్యధికంగాఉత్పత్తిచేసే రాష్ట్రం జార్ఖండ్.
- రాజస్థాన్ లో ఖేత్రీ గనులు రాగి ఖనిజానికి ప్రసిద్ధి.
- మైకా ఉత్పత్తిలో భారతదేశం మొదటిస్థానంలో ఉంది.
- కడప జిల్లాలోని మంగంపేట ముగ్గురాయికి ప్రసిద్ధి.
- భారతదేశంలో ఉత్పత్తి అయ్యే బొగ్గులో అత్యధిక శాతం గొండ్వానా రకానికి చెందింది.
- రుద్రసాగర్ చమురు క్షేత్రం అస్సాం రాష్ట్రంలో ఉంది.

### జి.కె.

- శివాజి పైకి సైన్యం పంపిన మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు.
- శివాజి పట్టాభిషేకం జరుపుకున్న ప్రాంతం రాయఘడ్.
- 'ఆదేశ సూత్రాలను 'రాజ్యాంగంలోని4వ భాగంలో పొందుపరిచారు.
- హిమాలయ పర్వతాలకు వింధ్యపర్వతాలకు మధ్య ఉన్న మైదానం ఉత్తర మైదానం.
- రాజ్యానికి ఉండవలసిన లక్షణం నికరమైనభూమి, ఖచ్చితమైన సరిహద్దులు, పరిపాలించడానికి ప్రభుత్వం.


**FREE BIBLE BOOKS**

**WRITE / SMS TODAY**

*S. VIJAYA PRAKASH*

58-11-18, Sanjeevayya Nagar
Rajahmundry-533105.

Phone: 0883-2463541
Cell : 9346952065


'క్రైస్తవనాడు' విలేఖరినని చెప్పుకొనే

## పాస్టర్ ముసుగులో మోసగాడు




**ఇతడెక్కడ కనబడినా దగ్గర్లోనున్న పోలీసు వారికి అప్పగించండి. క్రైస్తవనాడుకు తెలియపర్చండి. ఇతగాడి విషయమై విశాఖలో పోలీసు దృష్టికి తీసుకెళ్ళడమైనది.**

(పూర్తి వివరాలు 1-15 మే క్రైస్తవనాడు సంచికలో ఇవ్వబడ్డాయి)

ఎక్కడ కనబడినా తెలియజేయండి : 9985721508, 9346960601

బైబిల్ ప్రామాణికంగా ఎడిటర్ కలం నుండి అనేక లేఖన మర్మాలను లోకంలో జరుగుతున్న వాటితో సరిపోలుస్తూ వివరించబడుతున్న సంచలనాత్మక వివరణలు...

తండ్రియైన దేవుని ప్రేమ మన ప్రభువైన యేసుక్రీస్తు కృప పరిశుద్ధాత్ముని అన్యోన్య సహవాసం మాకు తోడుండగా...

# "క్రైస్తవనాడు విజయాలకేం కొదువ"

దేవునిలో నా జతపనివారలు, క్రీస్తునందు సహోదరులు, క్రైస్తవనాడు పాఠకులందరిదీ విజయం



★ దేవుడే తన మహిమను గూర్చిన జ్ఞానమును యేసుక్రీస్తునందు వెల్లడి పరుచుటకు మా హృదయములలో ప్రకాశించెను. మేము మమ్మును గూర్చి ప్రకటించుకొనుటలేదు గాని క్రీస్తుయేసును గూర్చి-ఆయన ప్రభువనియు, మమ్మును గూర్చి- యేసు నిమిత్తము మేము మీ పరిచారకులమనియు ప్రకటించుచున్నాము.

**దేవునికే మహిమ**

**పై వాక్యం మా యెడల ముమ్మాటికి నిజమని నిశ్చయంగా చెప్తున్నాం. పరిచారకులంగానే మమ్మల్ని మేం భావిస్తున్నాం. కాబట్టే ఎవరు ఎప్పుడు పిలిచినా పలుకుతున్నాం. అవకాశమున్నా లేకున్నా కలిసేందుకు ప్రయత్నిస్తున్నాం. అనేకుల్ని కలుస్తున్నాం. కుటుంబం యావత్తూ సేవకై ఇష్టపడి కష్టపడుతున్నాం. వచ్చినదేదైనా.... ప్రభువు సేవలోనే సద్వినియోగపరుస్తూ తరిస్తున్నాం. మా వెనుక మాట్లాడుకొనే వారి మాటల్ని మా చేతల్తో అనగా పరిచర్య రూపాన చూపి దేవుని ఆశీర్వాదానికి నోచుకొంటున్నాం.**


అందుకు దేవునికి స్తోత్రం

## ★ దేవునియందు భయభక్తులు గలవారలారా మీరందరు వచ్చి ఆలకించుడి,ఆయన నా కొరకు చేసిన కార్యములను నేను వినిపించెదను.

ప్రియపాఠకులూ... విశ్వాసులూ... ముందుగా మీ అందరికి కృతజ్ఞతలు. మమ్మల్ని ఎంతో బలపరుస్తున్న మీకోసం మేం ప్రార్థిస్తున్నాం. ఈ శీర్షికలో ఇప్పటివరకు నేను వ్రాసిన వివరణలు రెండూ ఎందరినో పురిగొల్పాయని విని సంతోషిస్తున్నాం. కొందరినైతే ఆయా రచనలు ఒకింత భాదించిందంటే దానిక్కారణం... వారిలో దైవవ్యతిరేక అనగా లేఖన వ్యతిరేక జీవన విధానం ఉన్నట్లేనని మనం భావించాలి. బిడ్డల్ని దేవుడిచ్చిన బహుమతులుగా పెంచాలని వ్రాసాం. లేఖనము ఆలాగుననే చెప్తుంది. పెంచినవారు సంతోషిస్తారు. ఆ విధంగా పెంచని వారు బాధపడుట సహజాతి సహజం. దానికి ఎవరేం చేయగలరు. దేవుని లేఖనాల్లో వ్రాయబడిందాన్ని బట్టియేగా మన బ్రతుకులు ఉండాలని ఆశిస్తున్నాం. బోధకులన్నవారు అలాగే కదా బోధిస్తున్నారు. మరి బోధించిన వారి బిడ్డలే 'సక్రమంగా' దేవునిలో (వాక్యంలో) లేనప్పుడు వారి బోధలు ఎవరికి? ఇతరులకా? అట్లాంటి వారి కుటుంబమే దేవుని జ్ఞానాన్ని కలిగి ఉండకపోతే వారి బోధ వ్యర్థమే. అట్టి వారి బోధ ఎందుకూ కొరగాదు. వారు అట్టివారిని తెలిసినా కూడా పిలిపించుకొని బోధింపజేసుకున్నవాళ్లు వారిచ్చిన లోకాశీర్వాదాలకు సంబంధించిన వాటికోసం ఆశపడ్డవారే. కుటుంబసాక్ష్యం సరిగాలేని బోధకులెందరో నేడు రెవరెండ్లు, డాక్టర్లు, బిషప్‌లైపోతున్నారని అనేక ప్రాంతాల్లో చర్చలే జరుగుతున్నాయి. అటువంటి దుష్ట బోధకుల్ని నిలబెట్టి ప్రశ్నించే స్థితికి కాపర్లు ఎంతవేగంగా ఎదిగితే అంతమంచిదని అనేక మంది విశ్వాసులు అభిప్రాయబడుతున్నారు. బోధకుల్లారా, ఈ విషయంలో ఇకపైనైనా జాగ్రత్తపడండి. అప్పుడే అనేక ప్రాంతాల్లో గల విశ్వాసులు బోధకుల్ని నిలబెట్టి ప్రశ్నించాలనే స్థితిలో ఉన్నారని తెలుస్తోంది. ఆ విశ్వాసులు ఈ విషయంలో ఎంతో చురుకుగా ఉన్నారన్పిస్తోంది. కాపర్లలో అనేకులకు లేని లేఖన పరిజ్ఞానం చాలా మంది విశ్వాసుల్లో ఈ మధ్య కాలంలో కన్పడుతోంది. ఇది క్రైస్తవనాడు గమనించిన సంగతి. కొన్ని చోట్ల విశ్వాసులు బోధకుడెంత ఘనుడని ప్రకటించుకున్నా అతడు తప్పుగా లేఖనాన్ని బోధిస్తే వెంటనే ఖండిస్తున్నారని కూడా వింటు న్నాం. ఇది చాలా హర్షించ దగ్గ పరిణామం. క్రైస్తవనాడు మొదటి సంచిక నుండి కోరుకుంటున్నది విశ్వాసుల్లో అలాంటి చైతన్యమే. విశ్వాసులు వాక్యంలో మరింత బలపడి దుర్భోధకుల ఆటకట్టించాలి. అలా అందరూ ఉన్నపుడే ఎవరైనా భయభక్తులతో వాక్యాన్ని ఉన్నదున్నట్లు బోధించేందుకు జాగ్రత్త పడతారు. వారి సొంత జ్ఞానాన్ని అందుకలపరు. బోధకునిగా వచ్చే వారి ధనంకోసం లేక మరింకేదైనా భౌతిక సంబంధ అవసరాలకోసం ఆశపడే వారు నిజసేవకులు కానేరరు. ప్రియ పాఠకులూ... మీరీ విషయాన్ని మీకు తెలిసిన అనేకులకు తెలియపరచి విశ్వాసుల్ని వాక్యంలో ఎదిగేట్లు చేయండి. క్రైస్తవనాడును అభిమానించి చదివే పాఠకులకు దేవుని వాక్యంలో గల అనేక నిగూఢ రహస్యాలు సుళువుగా తెలుస్తాయి. ఈ విషయం ఇప్పటికే రుజువైంది. కాబట్టి లోకంలో దుర్భోధకుల ఆటకట్టించి, దేవుని మహిమపరచాలన్న ఆసక్తిని ప్రతి పాఠకులు కలిగుండాలని ఆశిస్తున్నాం. దుర్భోధకుల్ని మీరు నిలబెట్టి ప్రశ్నించునప్పుడు వారు మీకేదో ఎరజూపి తప్పించుకోజూస్తారు! దేవునియందు ఆసక్తిగల మీరా ప్రలోభాలకు లొంగరని వారికేం తెలుసు? నాకు తెలుసుగా మీరు వాక్యాన్ని ఎంతో ప్రేమిస్తారని. వాక్యాన్ని ప్రేమించి, దాన్ని బట్టి తమ బ్రతుకుల్ని దేవునిలో మలచుకొనుటకు ఇష్టపడువారికే క్రైస్తవనాడంటే అభిమానం, ప్రేమ. మిగతా వారికి క్రైస్తవనాడు వస్తుందంటే భయం! తమ బ్రతుకులు అందరికి తేటతెల్లం జేస్తుందని. అందునిబట్టి దేవున్ని నేనెంతో స్తుతిస్తుంటాను. క్రైస్తవనాడు చదువుటకే ఎందరో దుర్భోధకులు భయపడుతున్నారని ఈ మధ్య కాలంలో మీరంటుంటే దేవునిలో మనమంతా ఎంతగానో ఎదిగామని సంతోషంతో దేవుని ఘనపరుస్తుంటాము. క్రైస్తవనాడు చదువుటకే భయపడే దుర్భోధకులు బైబిలేం చదవగలరు? ఆలోచించండి! బైబిల్లో మరెక్కువగా దేవుని నీతి కన్పడుతుందిగా. బైబిలెంతో గొప్పది. అందున్న దేవాజ్ఞలు పాటించుట దేవుని పరిచర్యలో ఓ భాగమైన క్రైస్తవనాడును చదువుటకు భయపడేవారికి ఎలా సాధ్యం. అందువల్ల బోధించువారెవరైనా లేఖనాలను దేవుని చిత్త ప్రకారం ఆకళింపుచేసుకొని ఎదుటివారికి బోధించాలి. అంతకు ముందే ఆయా లేఖనాన్ని తమ బ్రతుకుల్లో ఆచరించాలి. అందువల్లనే గాబోలు ప్రభువు మనల్ని మీరు బోధకుల నిపించుకోవద్దన్నారు. బోధకులకు మరి కఠినతీర్పని తన గ్రంథంలో వ్రాయించారు. బోధకుల్లారా జాగ్రత్త సుమా! ఎవరూ మిమ్మల్ని బోధిస్తుండగా అడ్డుచెప్పకుండేట్లు మీ ప్రవర్తనలను దేవునిలో సరిచూసుకోండి! సరిచేసుకోండి!! దేవుని యందలి ప్రేమనుబట్టి మేము చెప్తున్నాం. ఆపై మీ ఇష్టం!!!

**★ ఎదుటివానికి బోధించునీవు నీకు నీవే బోధించుకొనవా?**

## క్రైస్తవనాడుపై అభిప్రాయాలు...



**ఎ.డేవిడ్ రాజు** BSc., MA.B Ed.,BL (విశాఖ)

**మిత్రులు ఎడిటర్ గార్కి**

మరుగైన విషయాలను మెరుగైన విషయాలుగా మలచి క్రైస్తవ లోకానికి విశదపరచుటకై నిరంతర కృషి సల్పుతూ... విడువని ప్రయత్నం పట్టుదల ఉన్న వాడే దేవునికి ఇష్టుడు అన్న మాటననుసరించి అలుపెరుగకుండా మీ కలాన్ని తన సేవలో వాడుకుంటున్న దేవునికి స్తోత్రం. క్రైస్తవ వేషధారికంటే దేవుడు లేడు అనే నాస్తికుడు నయం అనే నా యొక్క ఆలోచనను ఎందరికో కలం పోటు ద్వారా దేవుని లేఖనాల్ని సులువైన శైలితో చెప్పడం సంభ్రమాశ్చర్యం. ఇలా నిత్యం దేవునిలో దేవునితో దేదీప్యమానంగా వెలుగుతూ ఉండాలని ప్రార్థిస్తూ.... ఆశిస్తూ....

*నీ ప్రియ మిత్రుడు*

# మీ ప్రశ్న - ఎడిటర్ జవాబు

**ప్రభువునందు ప్రియులకు ! అనేక ప్రాంతీయులు వారి సందేహాలు, విభిన్న ఆలోచనలవల్ల ఉత్పన్నమయ్యే అనేక సంశయాలను నాతో అనేక విధాలుగా పంచుకుంటూ జవాబు రాబట్టాలని ఆశిస్తున్నారు. వాటినే ప్రశ్నలుగా ఇస్తూ వాటికి నా జవాబులు వరుసగా మరనేకులు ఎరుగుతూ ప్రభువునందు బలపడాలని ఆశిస్తున్నాను. అందుకు నిదర్శనమే ఈ శీర్షిక. మీమీ ప్రశ్నలు కూడా సంధించండి! తగు విధంగా జవాబు పొందండి!!**

**★ సరిగా ప్రత్యుత్తరమిచ్చినవానికి దాని వలన సంతోషము పుట్టును సమయోచితమైన మాట ఎంత మనోహరము.**

ప్రశ్న : క్రైస్తవనాడు ద్వారా మీరెన్నో ఆధిక్యతలు పొందారని మా నమ్మకం. ఎంతో గొప్పగా ఆశీర్వాదాన్ని కూడా రిలీజ్ చేస్తున్నారని అనుకోవచ్చా?

జవాబు: నిజమే! క్రైస్తవనాడు ద్వారా క్రైస్తవలోకంలో అనేక అధిక్యతలను ప్రభువైన యేసుక్రీస్తు మాకుటుంబానికిచ్చారు. అవేవనగా ముందుగా నాకు తన జ్ఞానాన్ని దినమంతా తెలియజేస్తూ వ్రాయించుకుంటుంటారు. దేవునికే మహిమ. నాభార్య బిడ్డలకు బైబిలే నేర్చుకోమంటూ నాకు తెలిసిందీ నేర్పుతుంటాను. ప్రతిదినం రాత్రివేళ మాకుటుంబములో ప్రార్థనచేసుకుంటాము. నాలుగేళ్లకే ఎందరికో తెలియని అనేక మర్మగర్భ విషయాలను బైబిల్లోనుండి యేసుక్రీస్తు నాకు తెలియజేస్తూ వ్రాయించారు. అవన్నీ వ్రాయుట నాకెంతో ఇష్టం. క్రీస్తు తన మహిమలో నన్ను తలగానే ఉంచారు. తోకగా ఉంచలేదు. లోకంలోనైతే నేను చిన్నవాడనే సుమా! ఆశీర్వాదం కూడా ప్రభువుకు మహిమను తెచ్చేదిగానే ఎల్లప్పుడు ఉంటుంది. అందుకు మా వంతు ప్రయత్నం మేము చేస్తూనే ఉంటాం. మా కొరకు ప్రార్థించండి.

ప్రశ్న: నేటికాపర్లెందరో తమ బిడ్డలనుగూర్చి తమను గూర్చి అనేక ప్రణాళికలు వేస్తుంటారు. దీనిపై మీ అభిప్రాయమేంటి?

జవాబు: నేటివారైనా ఏనాటివారైనా ప్రణాళికలేయుట మనపనికాదు. ఏదైనా దేవునికి విడిచిపెట్టాలి. ఎందుకంటే అది దేవుడే సంకల్పిస్తాడు కాబట్టి. ఆయాపనులేవైనా అవి మనకోసమైనా, మనపిల్లలకోసమైనా సరే. దేవునికి అప్పగిస్తే తగిన ...రీకాల...లయందు మనకుటుంబం యావత్తును సక్రమంగా నడుపుతారు. తద్వారా మన ... మనకుటుంబం యావత్తూ లోకానికి ఆశీర్వాద కారణంగా కన్పడుతుందనుట అతిశయోక్తి కాదు. మన కుటుంబస్థులకు, బిడ్డలకు ఎవరికైనా "బైబిలు" అనగా "యేసుక్రీస్తు" ను నేర్పాలనే చెబుతుంటాను. బైబిలును మనం నేర్పామంటే వారికి లోకంలో ఎలాంటి బ్రతుకు ఇస్తే మంచిదో అటువైపు దేవుడే తోడుండి నడుపుతారు. ఇది లేఖనసత్యం. అందరూ ఎరుగుట అవశ్యం. ఏమంటారు?

ప్రశ్న : బోధనలలో మీకు వింతగా కన్పించేవి ఉన్నాయంటారా? ఉంటే అవేంటి?

జవాబు : చాలా ఉన్నాయి. కొందరు అలవాట్లో పొరబాటో లేక వీళ్ళ అధిక తెలివితేటలో, మరి గుడ్డితనమో నాకు తెలియదుకాని ఒక విషయం మీకు చెబుతాను, మీరూ ఆలోచించండి! మొదటి థెస్సలోనీకైయులకు, రెండవ థెస్సలోనీకైయులకు; మొదటి తిమోథీ, రెండవ తిమోథీ; మొదటి పేతురు, రెండవ పేతురు అలా చెప్తుంటారు. ఇది చాలా తప్పు. చరిత్రలో వ్రాయబడిన పరిపాలకుల్లో మెదటి పులకేశి, రెండవ పులకేశి లాంటివెన్నో చదువుతుంటాం. అంటే మొదటి వాడు, రెండవాడు వేర్వేరని అర్థం. ఆ సంగతి మనకు తెలుసు. మరి బైబిల్లో మెదటి పేతురు, రెండవ పేతురు అని ఇద్దరున్నారంటారా? లేరనే లేఖనాలు చెప్తున్నాయి. కాబట్టి మొదటి పేతురు, రెండవ పేతురు అనకుండా పేతురు వ్రాసిన మొదటి పత్రిక, రెండవ పత్రిక అని బైబిల్లో వ్రాయబడింది. ఉన్నదున్నట్లు చదివితే చాలుగా! ఉన్నదున్నట్లు చదవని వారు గ్రుడ్డివారేకదా. వారిని గ్రుడ్డిగా నమ్ముతూ అనుసరించేవారు గుంటలో పడుట ఖాయం. ఆలోచించండి!

ప్రశ్న : వ్యక్తిగతంగా లేక కుటుంబపరమైన ఇబ్బందులొస్తే మినిస్ట్రీల అధిపతులకు చెప్తే ఏదైనా సహాయం అభిస్తుందని, వారు ఆదరించుట వలన బాధల్ని మరచి బలపడొచ్చని ఆశిస్తే వారేమో ప్రార్థన చెయ్యండి! అని చెప్తుంటారు. ఆయా సమయాల్లో మనకు ఇంకా వేదన పెరుగుతుంది. ఇది వారికి న్యాయమా? బైబిలు ఈ విషయంలో ఏమంటుంది?

జవాబు : ఎటువంటి ఇబ్బందులొచ్చినా ముందుగా దేవుని వేడాలి. దేవునికి మన ఇబ్బందులు తెలుసని గ్రహించుట అవశ్యం. ఆయనే వాటికి అనుమతి ఇచ్చాడని గ్రహించాలి. అయితే వాటి ద్వారానే మనల్ని దేవుడు ఘనపరుస్తున్నాడని ఎరుగుటే దేవుని ప్రేమించుట. అటువంటి సమయాల్లో మినిస్ట్రీ అధిపతులైనా ఎవరైనా సరే వారు క్రీస్తునందు సహోదరులే కదా. సహోదరుని కష్టమొస్తే ఆదరించి ఆదుకోని వారెవరైనా సహోదరులెలా అవగలరు? ఆలోచించండి! కంటికి కనబడే సహోదరునికి కష్టమొస్తే ఆదుకోక వెళ్ళి చలికాచుకొనుడి, తృప్తి పొందుడని చెప్పిన యెడల ఏమి ప్రయోజనమని లేఖనం చెబుతుంది. అలాగన్నవారెవరైనా లేఖనానికి వ్యతిరేకులే. ఆవిధంగా వారందరూ దేవునికి (వాక్యానికి) వ్యతిరేకులేనని గ్రహించుకోవాలి. కలిగియున్నవారెవరైనా సాటి సహోదరుడు లేమితో వస్తే ఆదరించుట లేఖనానుకూలం. లేమితో ఉన్నవారిని తాము ఆదరించగలరనే నమ్మకంతోనే దేవుడే .....పంపారేమోననే ఒక మంచి ఆలోచన వారికి రానందుకు చింతించాలి. వారు మంచి నాయకులై అందరి యెడల సమాన ఆదరణ కలిగి ఉంటారనే నమ్మకంతో తమను దేవుడే నియమించారేమోనని అటువంటి నాయకులు ఆలోచించుకోవాలని లేఖనాల్ని ఎరిగిన వారెందరో చెప్తుంటారు. వారు చెప్పింది లేఖనానుకూలమా కాదాయని మీరు ఆలోచించండి.

**క్రైస్తవనాడుకు చందాలు పంపి బలపర్చండి.**

నాగరికత అంటే జంతు తత్వాన్ని పారద్రోలి మానవత్వ విలువలను గుర్తించడం. - రాధాకృష్ణన్.

శుభాకాంక్షలు

జీవముగల దేవుని సంఘములో జనులేలాగు ప్రవర్తించవలెనో అని నీకు తెలయవలెనని ఈ సంగతులను నీకు వ్రాయుచున్నాని పౌలు తిమోతికి వ్రాసినట్లు 1తిమో 3:14 చూస్తాం.

మీరు క్రైస్తవనాడు ద్వారా ఆంధ లోకానికి వ్రాస్తున్న వ్రాతలు చారిత్రిక సత్యాలు.
ఎన్నో సంఘాలను ఆత్మీయంగా సరిచేస్తు బలపరుస్తు నాయకులను విశ్వాసులను
పరిచర్యలో ముందుకు దూసుకొని వెల్లుటకు ప్రోత్సాహాన్నిస్తు దిగ్విజయంగా
రెండు వసంతాలు ముగించుకొని మూడవ సంవత్సరములో అడుగిడిన
మీకు అభినందనలు తెలియజేయుచున్నాము.



— పాస్టర్ కలకుంట విక్టర్ రాజేంద్రప్రసాద్
అబ్బా అసోసియేషన్ ఆఫ్ బైబిల్ బిలీవర్స్ అసెంబ్లీ
సాలూరు, విజయనగరం జిల్లా.

క్రైస్తవనాడును అభిమానించి
రచనలతోను, ప్రార్థనలతోను,
న్యూస్ మేటర్లతోను, సహకరించి
బలపరుస్తున్న
పాస్టర్ **కె. విక్టర్ రాజేంద్రప్రసాద్** గార్కి
(సాలూరు)
బ్రదర్ **స్టీఫెన్ సుందర్** గార్కి
(గుంటూరు)
పాస్టర్ **మాదం బాస్కర్** గార్కి
(కడప)

**మా హృదయపూర్వక కృతజ్ఞతలు**
-ఎడిటర్ & స్టాఫ్
క్రైస్తవనాడు



**క్రీస్తు సంఘము**
**స్టీఫెన్ యం. సుందర్,**
సువార్తికులు
*(వివాహ రిజిష్టార్ ఆంధ్ర ప్రదేశ్ గవర్నమెంట్)*
**గుంటూరు-522 007.**



మాదం బాస్కర్
కడప

**విశాఖలో....**
**యెరూషలేము ప్రార్థనామందిరము**
**25వ వార్షికోత్సవ సందర్భంగా**
**బ్రదర్ జడ్సన్ అబ్రహాం**
**సిస్టర్ ప్రీతాజడ్సన్**
**ముఖ్య ప్రంగీకులుగా సభలు**
*స్థలం :* ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియం,
పాత బస్టాండ్, విశాఖ -1
*తేదీలు :* ఫిబ్రవరి 19-22 వరకు
**అందరూ ఆహ్వానితులే**
ఆహ్వానించువారు
రెవ. డి. జాన్ సమర్పణరాజు

**రియల్టర్ల అవతారమెత్తిన మినిస్ట్రీలు?!**

(వీరికి సంబంధంలేని భూములు వీరెలా అమ్ముతారు?! ఈ భూములేమైనా వీరి తాతలు, తండ్రుల ఆస్తులా?)

కార్లు, మేడలు, బంగళాలు మొదలగునవియే క్రీస్తుఇచ్చిన ఆశీర్వాదానికి సాదృశ్యమైన తార్కాణాలా? (అలా అనుకునే వాళ్లకంటే వెర్రివాళ్లు ఇంకెవరైనా ఉంటారా?)

పోలీస్ స్టేషన్లు, లాయర్లు, కోర్టుల చుట్టూ సేవకులన్పించుకొంటున్నవారు తిరుగుట క్రీస్తు కొరకా? లేక లోకాశీర్వాదాల మాయలో పడా? సేవకులకు ఏది మహిమ తెస్తుంది?

దేవుడిచ్చు గర్భఫలాలైన బిడ్డలున్నారా? ఉంటే వారు సేవలో ఉన్నారా? బైబిలు చదువుతారా? చదివింది గ్రహించగల్గుతున్నారా? గ్రహించిన దాన్ని ఇతరులకు చెప్పగల సమర్థత బిడ్డలకు ఉందా? గౌరవప్రదంగా జీవిస్తున్నారా?

మనకైనా మన బిడ్డలకైనా తగిన సమయాల్లో తగిన విధంగా కార్యాలు జరుగుతున్నాయా?

(ఏ వయసులో జరగాల్సినవి ఆ వయసులో జరుగుతున్నాయా?)

అలా జరిగితేనే దేవుని ఆశీర్వాదమున్నట్లు లేకుంటే లేనట్లేనన్న బైబిలు జ్ఞానం మీకర్థమయిందా?


(పై ప్రశ్నలకు నిర్భయంగా దేవుని ఎదుట జవాబివ్వగలగినవారే నిజసేవకులు. జవాబివ్వగలిగిన స్థితిలో మీరున్నారా?)

ప్రతి సందేహానికి నివృత్తి బైబిల్లోని లేఖనాలే. ఇదే శీర్షికలో చదవండి! బలపడండి!! మీ మీ సందేహాలు మాతో పంచుకోండి, సమాధానాలు పొందండి!!!

RNI APTEL/2006/17980



## విశాఖలో షాధీఖాన కళ్యాణ మండపంలో **రెవ.డా. ఎం. ఎ. పాల్** ఆధ్వర్యంలో జరిగిన మీటింగుల చిత్రమాలిక.


రెవ. రఘునాథ్ డానియేల్



రెవ.డా. ఎం.ఎ.పాల్

రెవ. డా. ఎం. ఎ.పాల్ న్యూ కవినెంట్ కీపర్స్ క్రైస్ట్ చర్చ్ సంఘముల కాపర్లతో సదస్సును విశాఖ పట్నం అక్కయ్యపాలెంలో గల షాధీఖాన కళ్యాణమండపంలో ఏర్పాటు చేసారు. సంఘముల కాపర్లందరూ సతీసమేతంగా హాజరై బలపర్చారు. వాక్యమందించుటకు రెవ. రఘునాథ్ డానియేల్ విచ్చేసారు. సదస్సులో రెవ. వరప్రసాద్, పాస్టర్ జి. జాన్‌పీటర్ తదితరులు పాల్గొన్నారు.


వేదికపై రెవ. డా. ఎం.ఎ.పాల్, పాస్టర్ జి. జాన్‌పీటర్, రెవ. వరప్రసాద్ తదితరులు



## విశాఖలో గురజాడ కళాక్షేత్రంలో రెవ. డా. పి. యేసుపాదం ముఖ్య ప్రసంగీకులుగా జరిగిన సభల చిత్రమాలిక








★ పనికిమాలినవారెవరో ఆయనే యెరుగును గదా

*Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 3-178, 5th Lane, Adarsh Nagar, Visakhapatnam - 530 040, Andhra Pradesh.*
*Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam - 20*